కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

- రిలీవ్ కాకుండా బాలానగర్ కేజీబీవీ ఎస్‌ఓ నిర్వాకం
- విద్యార్థి సంఘాల నాయకులతో రాజకీయం
- మిన్నకుండిపోయిన మండల విద్యాశాఖ అధికారులు



రాజాపూర్(బాలానగర్): నేను ఇక్కడి నుంచి ఎక్కడికీ వెళ్లను.. రిలీవ్ అవ్వను.. ఇవ్వను అని బాలానగర్ కేజీబీవీ ఎస్‌ఓ బాలానగర్ ఎంఈఓకు సమాధానం ఇచ్చి కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేసింది. రాజాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీలో మూడు నాలుగు నెలల క్రితం చోటుచేసుకున్న సమస్యలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదికను అందజేశారు. రాజాపూర్ కేజీబీవీలో ఎస్‌ఓగా పనిచేస్తున్న పావని, సీఆర్‌టీలను ఇతర కేజీబీవీలకు బదిలీ చేస్తున్నట్లు కలెక్టర్ విజయేంద్రబోయి ఈనెల 24 మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే రాజాపూర్ కేజీబీవీకి మహ్మదాబాద్‌లో ఉనిచేస్తున్న ఎస్‌ఓ లక్ష్మీభాయిని బదిలీ చేయడంతో శుక్రవారం బాధ్యలు తీసుకున్నారు. అయితే రాజాపూర్ ఎస్‌ఓ పావనిని బాలానగర్ కేజీబీవీకి బదిలీ చేయగా.. మంగళవారం విధుల్లో చేరేందుకు బాలానగర్ కేజీబీవీకి వెళ్లారు. అక్కడున్న ఎస్‌ఓ జ్ఞానేశ్వరి నేను ఇక్కడి నుంచి ఎక్కడికీ వెళ్లను..., రిలీవ్ అవ్వను..., ఇవ్వను అని బాలానగర్ ఎంఈఓకు సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అయితే కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా.. కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా రిలీవ్ కాకుండా అక్కడే ఉండడంతో మండల విద్యాశాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడం గమనార్హం. అంతేకాకుండా బదిలీకావాలని సీఆర్‌టీలకు సైతం కలెక్టర్ ఆదేశాలున్నా.. వారు కూడా కలెక్టర్ ఆదేశాలు వచ్చివారం కావస్తున్నా.. వారుకూడా రిలీవ్‌కాకుండా ఉండడంతోపాటు శనివారం విద్యార్థి సంఘాల నాయకులుతో రాజకీయాలు నడిపించడం ఎంతవరకు సమంజసమని పలువురు పేర్కొంటున్నారు. ఏదీఏమైనా పాఠశాలలు ప్రారంభమై 15రోజులు గడుస్తున్నా.. సమస్య ఇంకా ముందుకుసాగడం, కలెక్టర్ ఆదేశాలు అమలు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

క్లుప్తంగా

అనుమతిలేని పాఠశాలలకు నోటీసులు

జడ్చర్ల టౌన్: మండల కేంద్రంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పంచవేద విద్యామందిర్, వృక్ష గ్లోబల్ స్కూల్, యూరో కిడ్స్ స్కూల్, ఐ స్కూల్, దీవన్ ఇంటర్నేషనల్ స్కూళ్లకు నోటీసులు జారీ చేసినట్లు ఎంఈఓ మంజులాదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలను ఒకచోట నుంచి మరోచోటుకు తరలించిన గీతం పాఠశాల నిర్వాహకులకు సైతం నోటీసులు జారీ చేశామని తెలిపారు. నోటీసులు అందుకున్న పాఠశాలల యాజమాన్యం రెండురోజుల్లోగా ఎమ్మార్సీలో వివరణ అందజేయాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చట్టాలపై అవగాహన అవసరం



దేవరకద్ర రూరల్: విద్యార్థులకు అన్ని చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి మునవార్ హుస్సేన్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం డోకూర్ సమీపంలోని కేజీబీవీలో విద్యార్థినులకు న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వివరిస్తూ విద్యాహక్కు చట్టం గురించి తెలియజేశారు. చైల్డ్‌లేబర్, బాల్యవివాహాలు, బాలల హక్కులు, సైబర్ క్రైం గురించి వివరించారు. ముఖ్యంగా సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాధికారి బలరాం, ఎస్‌ఐ నాగన్న, ఎస్‌ఓ అనూరాధ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి



నవాబ్‌పేట: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ నసీర్ అహ్మద్ సూచించారు. శనివారం మండలంలోని యన్మన్‌గండ్ల, రాంసింగ్‌తండా, హాజిలాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఇళ్లను త్వరగా నిర్మించుకుంటే వారికి బిల్లులు త్వరగా వస్తాయన్నారు. యన్మన్‌గండ్లలో ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి, పంచాయతీ సిబ్బంది, నాయకులు జహీర్‌అక్తర్, వెంకటయ్య, హమీద్, శ్రీను, బాలయ్య, అంభదాస్, బాస్కర్, పాండు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: దేశంలో ముస్లింల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా కోరారు. జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ముస్లింల పరిస్థితిని సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. ప్రతిరంగంలోనూ ముస్లింలు వెనుకబడి ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ముస్లింలను భాగస్వామ్యం చేయాలని, చైర్మన్, డైరెక్టర్ పోస్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన సర్వే ప్రకారం దాదాపు 13శాతం ముస్లింలలో 10శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారని తేలిందన్నారు. సర్వే ప్రకారం ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

పాత జీపీ భవనానికి విరాళం



నవాబ్‌పేట: చాలా ఏండ్ల క్రితం నిర్మించిన పాత పంచాయతీ భవనానికి గ్రామానికి చెందిన నాయకుడు విరాళం అందించారు. మండలంలోని లింగంపల్లి జీపీ భవనం శిథిలావస్థకు చేరింది. తాత్కాలిక మరమ్మతులు చేసేందుకు నవాబ్‌పేట మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనంపై రేకులు వేసేందుకు నిర్ణయించారు. గ్రామానికి నూతన భవనం మంజూరైనా అదికాస్తా అసంపూర్తిగా ఉండడంతో పాత భవనమే పరిపాలన కార్యాలయంగా కొనసాగుతుంది. తాజాగా వర్షకాలం కావడంతో గ్రామస్తులు స్వచ్ఛందంగా మరమ్మతులు చేపట్టారు.

పాఠశాలకు విరాళం

నవాబ్‌పేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన పాఠశాల మాజీ చైర్మన్ నర్సింహులు రూ.10వేల విలువైన వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు శనివారం మాజీ చైర్మన్‌తోపాటు ఆయన మిత్రుడు పూసల రాములు కలిసి విద్యార్థులకు కావాల్సిన వస్తువులు అందించారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన వారిని ఎంఈఓ నాగ్యనాయక్, హెచ్‌ఎం లక్ష్మయ్య అభినందించారు.

మండల టాపర్‌కు చేయూత



కోయిల్‌కొండ: పదో తరగతి మండల టాపర్‌గా నిలిచిన స్రవంతికి శనివారం జిల్లా కేంద్రంలో రూ.5వేల నగదు, రూ.20వేలు బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు ఎంఈఓ వెంకటాజీ తెలిపారు. గ్రామీణ ప్రాంత భాగ్యస్వామ్య సంస్థ బాలికల విద్య అభివృద్ధికి ప్రతిసంవత్సరం పదో తరగతిలో మండల మహిళా టాపర్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తుందని అందులో భాగంగా కోయిల్‌కొండ మండల టాపర్‌గా నిలిచిన స్రవంతికి ఈసారి ఆసంస్థ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ జగదీశ్వర్ చేతుల మీదుగా నగదు అందజేసినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



కోయిల్‌కొండ: మండలంలోని గార్లపహాడ్‌లో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శనివారం కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఏఈఓ ఆకాశ్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, దస్తగిరి, ఆంజనేయులు, మల్లికార్జున్‌గౌడ్, శ్రీపాదరావు, మల్లేశ్, వెంకటేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై సీఎం స్పందించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా జర్నలిస్టులకు న్యాయం చేకూరేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని మౌలాలీగుట్ట వద్ద ఇళ్ల పట్టాలు పొందిన జర్నలిస్టులకు తాళాలు ఇవ్వకపోవడం విచారకరమని పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే చేపట్టిన రిలే దీక్షలను శనివారం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసినప్పుడు పేదలైన జర్నలిస్టులను గుర్తించి ఇళ్ల స్థలాలు కేటాయించగా.. పదేళ్లు పాలించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇంటిపట్టాలు తీసుకొని డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు వెంటనే ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, ఎమ్మెల్యేతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయకుమార్, జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ తదిరులు పాల్గొన్నారు.

'మన ముదిరాజ్ సభ' కమిటీ ఎన్నిక

జడ్చర్ల టౌన్: తెలంగాణ మన ముదిరాజ్ సభ నియోజకవర్గ అధ్యక్షుడుగా గుండెమోని శేఖర్‌ను ఎన్నుకున్నటు రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ తెలిపారు. శనివారం జడ్చర్లలో నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యక్షుడిగా లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా రవి, కోశాధికారి గూళ్ల శేఖర్, మండలాధ్యక్షుడిగా హనుమాన్, టౌన్ అధ్యక్షుడుగా శాంతయ్య, ఉపాధ్యక్షుడిగా రవి, టౌన్ ప్రధాన కార్యదర్శిగా పద్మకృష్ణ, కార్యనిర్వహణ కార్యదర్శిగా విజయ్ ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణయ్య పాల్గొన్నారు.

బహుభాషా కోవిదుడు పీవీ

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి
- కాంగ్రెస్ కార్యాలయంలో పీవీ నర్సింహా రావు జయంతి
- చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు



పీవీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్టేషన్ మహబూబ్‌నగర్: బహుభాషా కోవిదుడైన పీవీ నర్సింహరావు ప్రపంచస్థాయి నాయకుల్లో చెప్పుకోదగ్గవారని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత పీవీకే దక్కిందన్నారు. పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలితాలు ప్రస్తుతం దేశప్రగతికి కీలకంగా మారాయని గుర్తుచేశారు. పీవీ హయాంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, గోవింద్‌యాదవ్, సురేందర్, వెంకటేశ్ యాదవ్, నాగయ్య, బాలయ్య, సత్యనారాయణ, రాంచంద్రయ్య, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికల చదువు సమాజానికి అవసరం


విద్యార్థులను సన్మానిస్తున్న మాజీ ఐఏఎస్ జగదీశ్వర్ తదితరులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: బాలికల చదువు సమాజానికి అవసరమని మాజీ ఐఏఎస్ అధికారి, వీఏపీ సంస్థ అధ్యక్షుడు జగదీశ్వర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వీఏపీ సంస్థ ఆధ్వర్యంలో సన్మానంతోపాటు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంత మంది తల్లిదండ్రులు బాలికలను చదివించే స్థోమత లేక మధ్యలోనే చదువులు మాన్పించే పరిస్థితి ఉందని, వివక్ష లేకుండా ప్రతి బాలికలను కూడా తల్లిదండ్రులు తప్పకుండా చదివించాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ఎంతోమంది విద్యార్థులకు తెలివితేటలు ఉన్నప్పటికీ తగిన గుర్తింపు లేకపోవడంతో వారు వెనుకబడి పోతున్నారని, అటువంటి వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. విద్యార్థులు సమాజంపై అవగాహన పెంచుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని 17మండలాలకు చెందిన విద్యార్థులకు సన్మానంతోపాటు నగదు అందజేవారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ శారద, నాగేంద్రస్వామి, ప్రసాద్, బాలయ్య, చంద్రకళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతలు కృషి చేయాలి


మూసాపేటలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం

అడ్డాకుల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి దాతలు కృషి చేయాలని మండల విద్యాధికారి రాజేశ్వర్‌రెడ్డి కోరారు. మూసాపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. దాతలు గొల్ల మధు, సురేశ్ సోదరుల ఆర్థిక సహకారంతో సమకూర్చిన పలకలు, పెన్నులు, పెన్సిళ్లను ఎంఈఓ విద్యార్థులకు పంపిణీ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా సర్కారు బడిలోనే చేర్పించాలని సూచించారు. సర్కారు బడిలో ఉచితంగా పుస్తకాలు, దుస్తులను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్‌కు పిల్లలను పంపొద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కవిత, గోవర్ధన్‌రెడ్డి, సత్యయ్య, నాగరాజు, సుగుణ, మధుసూదన్, సీఆర్‌పీ వసంత, గ్రామస్తులు వన్నం అంజనేయులు, శెట్టిశ్రవణ్ తదితరులు ఉన్నారు.

సార్వత్రిక సమ్మెకు తరలిరావాలి


అడ్డాకులలో వినతిపత్రం అందజేస్తున్న సాంబశివుడు

మిడ్జిల్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9న దేశ వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఐక్యంగా ఉండి కేంద్రంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సార్వత్రిక సమ్మె వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు వెంకటేశ్, బాలస్వామి, జంగయ్య, మల్లేశ్, నారాయణ, వెంకటమ్మ, మణెమ్మ, లాలమ్మ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అడ్డాకుల: జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సాంబశివుడు డిమాండ్ చేశాడు. అడ్డాకులలో శనివారం ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివుడు మాట్లాడుతూ జూలై 9న టీయూసీఐ ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుర్మయ్య, జాహంగీర్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో సిబ్బంది భద్రత ముఖ్యం

- విద్యుత్ శాఖ ఎస్ఈ రమేశ్
- ప్రారంభమైన విద్యుత్ భద్రతా వారోత్సవాలు


భద్రతా సామగ్రిని అందజేస్తున్న ఎస్ఈ రమేశ్, డీఈలు నవీన్, థావుర్యానాయక్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రజలకు నిరంతరం సేవలందించే క్రమంలో విద్యుత్ సిబ్బంది ప్రాణాలు కూడా ముఖ్యమని విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేశ్ పేర్కొన్నారు. శనివార స్థానిక విద్యుత్ భవన్‌లోని మీటింగ్ హాల్‌లో విద్యుత్ భద్రతా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ సిబ్బది ప్రమాదాలకు లోనవుతుంటారని.. క్షేత్రస్థాయిలో పనిచేసే విద్యుత్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. హై రెస్క్యూలో విద్యుత్ సిబ్బంది పని చేస్తుంటారని ఎల్‌సీలు సక్రమంగా చూసుకుని పనిచేయాలని సూచించారు. విధినిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విద్యుత్ సిబ్బంది పని చేస్తుంటారన్నారు. తమ ప్రాణాలకు మించింది ఏమి లేదని భద్రంగా విధులు నిర్వహించాలన్నారు. భద్రంగా విధులు ఎలా నిర్వహించాలో సూచనలు చేశారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి భద్రత సామగ్రి గ్లౌజులు, ఎర్త్ రాడ్లు, హెల్మెట్లు, రెయిన్‌కోట్‌లు, బ్యాటరీలను అందజేశారు. భద్రతా నియమాలు, సామగ్రి వాడని సిబ్బందికి రూ.500 జరిమానా విధించాలని సూచించారు. సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అందరు విధిగా తప్పకుండా భద్రతా పరికరాలు ఉపయోగిస్తామని భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఈ నవీన్, పట్టణ డీఈ థావుర్యానాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

'పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవు'

- వందరోజుల ప్రణాళికలో చైర్‌పర్సన్ పుష్పలత


6వ వార్డులో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పుష్పలత

జడ్చర్ల టౌన్: ఇంటితోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవని, ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైనందున ప్రతిఒక్కరూ బాధ్యతగా పరిశుభ్రతపై దృష్టిసారించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో నిర్వహించిన వందరోజుల ప్రణాళికల ఒకమార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం నివారణ, పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, వార్డుకౌన్సిలర్ రమేశ్, నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు 14వ వార్డు బీఆర్ కాంపౌండ్‌లో మున్సిపల్ జనరల్ ఫండ్ రూ.4లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను చైర్‌పర్సన్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, వార్డు కౌన్సిలర్లు సతీశ్, కుమ్మరిరాజు, మహేశ్, ఉమాశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

'వన మహోత్సవం' అందరి బాధ్యత


హాజిలాపూర్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు

నవాబ్‌పేట: వనమహోత్సవం అందరి బాధ్యతగా ముందుకుసాగాలని ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు. శనివారం మండలంలోని హాజిలాపూర్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషికి ఆయువు పెంచే దివ్యౌషధం చెట్లేనని వివరించారు. అందుకే ప్రతివ్యక్తి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. కాగా మండలంలోని అన్ని గ్రామాల్లో టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి వందశాతం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి, అటవీశాఖ అధికారులు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, పాండు, రాకేశ్, అంబాదాస్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

మండపం నిర్మాణానికి నిధులు మంజూరు

జడ్చర్ల: మండలంలోని వాయిలగడ్డ తండాలో దుర్గమాత ఆలయంలో కల్యాణ మండపం నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు సీజీఎఫ్ నుంచి నిధులు మంజూరు చేశారని తెలిపారు. కల్యాణ మండపం నిర్మాణంతో ఆ ప్రాంతవాసులకు మేలు కలుగుతుందన్నారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేత

చిన్నచింతకుంట: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటికీ తిరిగి ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వెంకటేశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్, శాంసన్, శేఖర్, రహిమత్, జాకీర్ తదితరులు ఉన్నారు.

సుందరకాండ పారాయణం

దేవరకద్ర: మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం సుందరకాండ పారాయణం నిర్వహించారు. అవార్డు గ్రహీత డాక్టర దీక్షితుల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సుందరకాండ పారా యణం నిర్వహించారు. పలువురు పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో పారాయణంలో పాల్గొన్నారు. జూలై 4వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6గంటల నుంచి పారాయణం కొనసాగుతుందని దేవస్థాన కమిటీ తెలిపారు.

దివ్యాంగులకు పరికరాలు అందజేయాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: బడ్జెట్‌లో నుంచి 5శాతం నిధులు దివ్యాంగులకు కేటాయించాలని ఉదయ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ నిధులతో తమకు క్రచెస్, వీల్‌చైర్స్, మోటరైజ్డ్ వాహనాలు, బ్యాటరీ ట్రై సైకిళ్లు ఇవ్వాలని కోరారు. సంఘం నాయకులు ఎల్లమ్మ, అనిల్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి



చిన్నచింతకుంట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని అప్పంపల్లి ఏఈవో గాయిత్రీ సూచించారు. శనివారం కౌకుంట్ల మండలం అప్పంపల్లిలోని సింగిల్‌విండో కార్యాలయంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో రైతుల పేర్లను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల సహకారానికి కృషి చేస్తుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీతో రైతులకు ఒక ఐడీతోపాటు కిసాన్ కార్డును అందజేస్తుందని పేర్కొన్నారు. కార్డు ద్వారా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రైతులకు నేరుగా వర్తిస్తాయని తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దంతవైద్య శిబిరం విజయవంతం

రాజాపూర్: మండలంలోని కల్లేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో దివంగత పీఏసీసీఎస్ చైర్మన్ జగన్నాథ్‌రెడ్డి కుమారులు భరత్‌రెడ్డి, డాక్టర్ శరత్ రెడ్డి, ఎస్వీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన దంత వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా హెచ్‌ఎం విష్ణువర్ధన్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. అనంతరం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక షాషాబ్‌గుట్టతండాలోని హనుమాన్ ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్, మాజీ వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్ పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంజాద్‌అలీ, రాకేష్ పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618086349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
మహబూబ్‌నగర్ మహ్మద్ తౌసిఫ్ అలీ - 73969 95582
కోస్గి కె. రమేష్ - 99486 98552
జడ్చర్ల సి. అంజనేయులు - 80966 88450

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :
శ్రీశైలం - 97051 35557
వెంకటయ్య - 90108 69797